

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 29 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08


# రూ.40.06 కోట్లతో పర్యాటక ప్రగతి

## 16 ప్రగతి పనులను ఆర్అండ్‌బీ శాఖకు బదిలీ

## కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి సుమారు రూ.40.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొల్లాపూర్ నియోజకవర్గం పరిధితో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో చేపట్టనున్న 16 అభివృద్ధి పనులను పర్యాటక శాఖ నుంచి రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)కు వెంటనే బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పర్యాటక,ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులు, కొత్తగా అభివృద్ధి చేయనున్న పర్యాటక ..మిగతా 2లో

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

## అర్హులైన గిరిజనులకు పక్కా ఇళ్లు, విద్యుత్, తాగునీరు అందించాలి

## అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్





**నిజామాబాద్, అక్షిత బ్యూరో:** గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ అంకిత భావంతో కృషి చేస్తోందని కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్‌ను ఆశ్రయించ వచ్చనే విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చా రు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన సిరికొండ మండలంలోని సర్పంచ్ ..మిగతా 2లో



# పేదలకు కార్పొరేట్ విద్య

## రూ.15 కోట్లతో అదనపు గదులు

## తాగునీటికి రూ.10 లక్షలు

## 90 అదనపు గదులు మంజూరు

## పల్లెల్లో వెలుగు జిలుగులు

## తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్థానిక శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వివరించారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ..మిగతా 2లో

# ప్రతిభకు పేదరికం అడ్డు కారాదు

## నాణ్యమైన విద్య అందించే లక్ష్యం

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభకు పేదరికం అడ్డు కారాదని భావించి, నాణ్యమైన విద్యను అందించి, వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలనే ఉన్నత లక్ష్యంతో చేపట్టిన 'శతశాతం విద్యా కార్యక్రమం'కు వివిధ సంస్థలు ముందుకొచ్చి సహకారం అందించడం సంతోషకరమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ..మిగతా 2లో

# అర్హులందరికి ఓటు

## పారదర్శకంగా సర్ ప్రక్రియ

## రాజకీయ పార్టీల సహకారం అభినందనీయం

## కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని ..మిగతా 2లో

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

మొదటి పేజీ తరువాయి...

తండా, గడ్డమీది తండా, కొండాపూర్, గోప్యాతండాతో పాటు నవీపేట మండలంలోని మాన్ సింగ్ తండాను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో గిరిజనులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తండాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, ఇంకా కల్పించాల్సిన మౌలిక వసతులపై ఆరా తీశారు.

అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమం, గృహ నిర్మాణం, వైద్యం, విద్య, రహదారులు, తాగునీరు, విద్యుత్, అటవీ, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. గిరిజనుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజనులకు పక్కా ఇళ్లు కేటాయించడంతో పాటు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. మారుమూల గ్రామాలు, తండాల్లో రక్షిత తాగునీటి సదుపాయం లేని చోట జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. రహదారులు, విద్య, వైద్య సేవల కల్పనలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, జాతీయ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ కల్యాణ్ రెడ్డి, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.40.06 కోట్లతో పర్యాటక ప్రగతి

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతాలకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ పలు చర్యలు చేపడుతోందని, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పర్యాటక అభివృద్ధి పనులు వేగవంతంగా ముందుకు సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, పర్యాటక శాఖకు చెందిన 16 పనులను ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం కల్పించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక అభివృద్ధికి అవసరమైన పనుల బదిలీ తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టూరిజం డి ఈ లు పరుష వేది, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఈ. ఈ నాగార్జున గౌడ్, పంచాయతీ రాజ్ డి.ఈ విజయ్ కుమార్, జిల్లా టూరిజం శాఖ అధికారి కల్వరాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఓటు



మొదటి పేజీ తరువాయి...

పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. నియోజక వర్గాల వారీగా ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, తిరస్కరణకు గల కారణాలను వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. నిబంధనల ప్రకారం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ పారదర్శకంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు కార్పోరేట్ విద్య

మొదటి పేజీ తరువాయి...

మండల పార్టీ అధ్యక్షులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యాశాఖను వారి వద్దనే పెట్టుకొని గ్రామీణ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతోనే అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే షాద్ నగర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడంతో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ బూరుగుల గ్రామానికి మంజూరు చేశారని వివరించారు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన పేద విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పనితీరును సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దాంతో నాబార్డ్ స్కీమ్ ద్వారా నియోజకవర్గానికి 90 అదనపు గదులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ భవన నిర్మాణాలకు మొత్తం 15 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, కార్పొరేట్ స్థాయిలో భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఐదు గదులు (70) లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుంట బడి ఐదు గదులు(70) లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంకు తొమ్మిది గదులు ఒక కోటి 22 లక్షలు, ఎం పి హెచ్ ఎస్ కిషన్ నగర్ పాఠశాలకు రెండు గదులు 30 లక్షల



నిధులు, మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న పాఠశాలకు మూడు గదులు 40 లక్షల నిధులు, కొందుర్గు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరు గదులు 96 లక్షలు, ఎంపీపీ ఎస్ ఆగిరాల పాఠశాలకు నాలుగు రూములు 54 లక్షల నిధులు, జిల్లేడు చౌదరిగూడ మండలంలోని కేజీబీవీ పాఠశాలకు 21 రూములు, 3.50 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాలుగు రూములు 54 లక్షలు, ఎంపీపీ ఎస్ రావిరాల పాఠశాలకు నాలుగు రూములు 54 లక్షలు, జాకారం పాఠశాలకు నాలుగు రూములు 54 లక్షలు, కొత్తూరు మండల పరిధిలోని కుమ్మరిగూడ, నందిగామ మండల పరిధిలోని శ్రీనివాసులగూడా పాఠశాలకు రెండు రూములు, అంతు రెడ్డి గూడా పాఠశాలకు రెండు రూములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లికి నాలుగు రూములు 64 లక్షలు, కేశంపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదు రూముల చొప్పున పాఠశాలల అదనపు గదుల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వివరించారు.

**పల్లెల్లో వెలుగు జిలుగులు**

**డివిజన్లో 300 ఐమాస్ట్ లైట్లు**

గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులు నింపేందుకు ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. ఇప్పటికే డివిజన్ లో 300 ఐ మాస్ట్ లైట్లు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కొత్తగా ఫరూక్ నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డి గూడ, చింతగూడ, నేరెళ్ల చెరువు, కడియాల కుంట, కుందేలు కుంట పంచాయతీలలో ఐమాస్ట్ లైట్లు సుమారు 15 ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేశంపేట మండలంలోని సంగేమ్, పుట్టోని గూడ, ఎక్లాస్ ఖాన్ పేట, బైర్కాన్ పల్లి, మంగలిగూడ పంచాయతీలలో సుమారు 40 లక్షల రూపాయలతో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంతకుముందు ఆరు గ్రామపంచాయతీలో ఐమోస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుమారు 300 ఐమోస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర అప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నాయకుడు రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, రమేష్, కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఆగిరి రవికుమార్ గుప్తా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వీరేశంలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కారాదు

మొదటి పేజీ తరువాయి...

యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో వందేమాతరం ఫౌండేషన్ అకాడమిక్ సహకారం అందిస్తున్న శతశాతం విద్యా వాలంటీర్లకు మూడవ నెల గౌరవ వేతనాన్ని (100 మంది విద్యా వాలంటీర్లకు 10 లక్షల రూపాయల చెక్కును) ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం స్వార్థరహితంగా, పక్కా ప్రణాళికతో మంచి కార్యక్రమాలను చేపడితే సమాజంలోని వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు శతశాతం విద్యా కార్యక్రమం ద్వారా ప్రత్యేకంగా విద్యా వాలంటీర్ల సేవలను వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 45 పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు గౌరవ వేతనాన్ని అందించేందుకు రాజన్న ఫౌండేషన్ మరియు అమర రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. వాలంటీర్లకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సమాజంలోని మిత్రులు, పరిచయస్తులు, విద్యాభిమానులు, వివిధ సంస్థల ప్రతినిధులను భాగస్వాములుగా చేర్చుకోవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ క్రమంలో అమర రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధి నిరంజన్‌ను సంప్రదించి కార్యక్రమం లక్ష్యాలను వివరించగా, సంస్థ తరఫున సహకారం అందించేందుకు వారు ముందుకు రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శతశాతం విద్యా వాలంటీర్లకు ( 45 పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు ) ప్రతి నెలా గౌరవ వేతనాన్ని అందించేందుకు రాజన్న ఫౌండేషన్ మరియు అమర రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ముందుకు రావడం వల్ల శతశాతం కార్యక్రమ నిర్వహణలో తమపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంస్థ ముందుకొచ్చి సహకరించడం ఇతర సంస్థలకు కూడా స్ఫూర్తినిస్తుందని, మరిన్ని సంస్థలు విద్యారంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాల్సిన సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును




తీర్చిదిద్దడంతో పాటు సమాజ అభివృద్ధికి బలమైన పునాదులు వేయవచ్చన్నారు. శతశాతం విద్యా కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లేందుకు ఇతర కంపెనీలు, సంస్థలను కూడా భాగస్వాములుగా చేర్చుకోవాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలకు సమాజం నుంచి సహకారం లభిస్తే మరింత సమర్థవంతంగా లక్ష్యాలను సాధించవచ్చన్నారు. అందుకే తాము కూడా తమవంతు సహకారం ఈ శతశాతం కార్యక్రమానికి అందించాలనే లక్ష్యంతో ప్రతి నెల □10 వేల చొప్పున 45 మంది విద్యా వాలంటీర్లకు గౌరవ వేతనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, అమరరాజ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ రెడ్డి, సతీష్ హెడ్ ఆఫ్ రాజన్న ఫౌండేషన్, ఎఎంఒ దుంకుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయ కర్త రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ గుముడాల గోవర్ధన్ గౌడ్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో ఆధునిక సాంకేతికతతో
# మెరుగైన ఫలితాలు

### సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రి వైద్యులు వెల్లడి




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి చికిత్సలో అనేక అధునాతన విధానాలు అందుబాటులోకి వచ్చాయని, ప్రతి రోగి పరిస్థితిని బట్టి చికిత్స విధానం వేర్వేరుగా ఉంటుందని యశోదా హాస్పిటల్, సికింద్రాబాద్ బ్రాంచ్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. టి. శ్రావంతి రెడ్డి తెలిపారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్యాన్సర్ సంబందించిన పలు విషయాలు వెల్లడించారు. క్యాన్సర్ చికిత్స యొక్క ముఖ్య ఉద్దేశాలు క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించడం లేదా తగ్గించడం, రోగి జీవన నాణ్యత ను మెరుగుపరచడం, చికిత్స వల్ల వచ్చే దుష్ప్రభావాలను తగ్గించడం వంటి విషయాలు వివరించారు.

**ఆధునిక రేడియేషన్ థెరపీ ప్రత్యేకతలు**

ప్రస్తుతం యశోదా ఆసుపత్రిలో హైలీ అడ్వాన్స్డ్, న్యూ టెక్నాలజీ రేడియేషన్ మెషీన్లను ఉపయోగిస్తున్నామని, ఇటీవల ఈ యంత్రాలను అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే టార్గెట్ చేసి చికిత్స అందించడం వల్ల చుట్టూ ఉన్న మామూలు కణజాలానికి నష్టం తక్కువగా ఉంటుందని తెలిపారు. ట్రీట్మెంట్ అత్యంత ఖచ్చితత్వంతో ఇవ్వబడుతుందని, పొజిషనింగ్ ఎర్రర్స్ తగ్గించబడతాయని వివరించారు. రోగి శరీరంలో వచ్చే మార్పులను బట్టి చికిత్సలో మార్పులు చేసే అడాప్టివ్ రేడియోథెరపీ విధానం అందుబాటులో ఉంది. సింగిల్ బ్రీత్ లోనే స్కాన్ పూర్తి చేసే ఫాస్ట్ ఇమేజింగ్ టెక్నిక్ వల్ల ట్రీట్మెంట్ సమయం తగ్గి రోగికి సౌకర్యం పెరుగుతుందని తెలిపారు. ప్రతి రోగికి చికిత్స విధానం వేర్వేరుగా ఉంటుంది కాబట్టి, వైద్యుల సూచనల ప్రకారం మాత్రమే చికిత్స తీసుకోవాలని, ఆధునిక రేడియేషన్ థెరపీ వల్ల మంచి ఫలితాలు పొందే అవకాశం పెరుగుతోందని డాక్టర్ టి. శ్రావంతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోదా హాస్పిటల్, సికింద్రాబాద్ బ్రాంచ్ మార్కెటింగ్ ప్రతినిధులు జి. తిరుపతి రెడ్డి, సిహెచ్. సతీష్ పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఘనంగా
# ఐఎఫ్డబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం




**వరంగల్: అక్షిత బ్యూరో:** ఐఎఫ్డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదేశానుసారం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం దేశాయిపేటలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలోని కాక ఆసియా ఖండంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఐఎఫ్డబ్ల్యుజే అని రాష్ట్రంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఇండ్లు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డు, జర్నలిస్ట్ పెన్షన్లు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని అనునిత్యం పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అందరూ ఐక్యతతో పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని తద్వారా జర్నలిస్టులు ఐక్యత చాటాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాసాచారీ, సభ్యులు జూలూరు సతీష్, మొగిలి, రవి, మహేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేలకు పిల్లలు తరలించరాదు

### 13 మంది పిల్లల విముక్తి

### జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం



**నాగర్కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పత్తి చేలకు పిల్లలు తరలించవద్దని జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం వాహన డ్రైవర్లకు హెచ్చరించారు. బుధవారం తాడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి దగ్గర పత్తి చేలకు తరలి వెళ్తున్న పిల్లలకు , జిల్లా బాలల సంరక్షణ విభాగం, విద్యాశాఖ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థ కోనేర్, శాఖల సంయుక్త గా ఏడు వాహనాలను తనిఖీలు చేయగా 13 మంది విద్యార్థులను విముక్తి కల్పించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారి స్వగ్రామాలకు పంపించడం జరిగింది. ఇతర ప్రాంతాలు కోడేరు ,ముత్తిరెడ్డి పల్లి, ఏదుల, వెన్న చర్ల, పెద్దకొత్తపల్లి, నాగర్ కర్నూల్, జొన్నల బొగుడ, గొల్లపల్లి, తదితర గ్రామాల నుండి పిల్లలను పత్తి తీసేందుకు తరలిస్తున్నారు, ఇకనుంచి పిల్లలు తరలిస్తే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం, మరియు వేణుగోపాల్, హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ యశ్వంత్ కుమార్, పోలీస్ శాఖ, కానిస్టేబుళ్లు రమేష్ , ముఖేష్, రమేష్ కుమార్, విద్యాశాఖ సిఆర్పీలు నరేందర్ ఆంజనేయులు, మరియు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ఎంఈఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మిద్దె పరుశరాములు ఏకగ్రీవ ఎన్నిక



**నాగర్కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ డివిజన్ ఎంఈఎఫ్ నూతన కమిటీ ఎన్నిక.అధ్యక్షులుగా మిద్దె పరుశరాములు ఏకగ్రీవ ఎన్నిక మంగళవారము ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి కన్వీనర్ కాళ్ల ప్రసాద్ అధ్యక్షతన వహించారు. కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరపాగ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడిగా మిద్దె పరుశు రాములు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవితేజ,ప్రధాన కార్యదర్శిగా లక్ష్మిపతి కోశాధికారిగా బోనాసి చక్రపాణి సంయుక్త కార్యదర్శిగా టి రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఉమాదేవి,కృపాకర్.ఉపాధ్యక్షులుగా కే నాగ శేషు, డి సుభాషిని, జె శ్రీనివాసులు, ఎన్ సంతోషమ్మ.ముఖ్య సలహాదారులుగా కేశపేట లక్ష్మయ్య,డాక్టర్ ఏ దశరథం డివి స్వామి , వి వెంకటస్వామి కార్యవర్గ సభ్యులుగా కే నాగరాజు, బంగారయ్య టీ బంగారయ్య, ఎన్ కురుమూర్తి, ఏ మనోజ్, పి అశోక్, కే కురుమూర్తి, ఎస్ మల్లేష్ కమిటీ నిర్వహణలో నాగర్కర్నూల్ జిల్లా కో కన్వీనర్లు మిద్దె సైదులు, ఎల్లపోగు లక్ష్మయ్య, సుధపాక వెంకటయ్య మాదిగ సీనియర్ నాయకులు డొక్కా కురుమయ్య,,ఆది సురేందర్, పాండు, రమేష్ కృష్ణమోహన్, తదితరులు హాజరయ్యారు.

# 13 నెలల బీడీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

### పూట గడవని పరిస్థితి..

### కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికుల ధర్నా




**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో :** గత 13 నెలల బీడీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని టేకేదారు మ్యాన రవి డిమాండ్ చేశారు . 13 నెలల వేతనాలను చెల్లించాలని బి ఆర్ టి యూ ఆధ్వర్యంలో ఠాగూర్ బీడీ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు అందించకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు . రోజువారీ జీవనానికి అవసరమైన ఖర్చులు సైతం భరించలేక, పూట గడవని దుస్థితిలో కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. యజమానులు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబాలను పోషించలేకపోతున్నాను ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి పనిచేసినా కష్టానికి తగిన ప్రతిఫలం అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి బీడీ కార్మికుల సమస్యలను పరిశీలించి, యజమానులతో మాట్లాడి పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కార్యాలయంలోని వివిధ దస్త్రాలను పరిశీలించడం జరిగింది.

పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి పదవ తరగతిలో విజయాన్ని సాధించడానికి కీలకమైన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్ , ప్రధానోపాధ్యాయులు శ్రీ బి కొండయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
గురువారం । 29। అక్టోబర్। 2026

## చైల్డ్ మ్యారేజ్‌పై అవగాహన సదస్సు

**బాలల పరిరక్షణ విభాగం సృజన**



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండలంలోని రాయవరం గ్రామంలో గ్రామస్తులకు చైల్డ్ మ్యారేజ్, ఇల్లిగల్ అడాప్షన్ అండ్ చైల్డ్ లైన్ సర్వీసెస్ గురించి అవగాహన బాలల పరిరక్షణ విభాగం సృజన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ మౌనిక హబ్ సునీత , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఏరియా కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ నందు ఐ ఎన్ టి యు సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ ఆధ్వర్యంలో కిష్టారం ఓసీ కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి కార్మికుల పలు సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారనికొనియాడారు. ఈ కార్యక్రమంలోగా జేబాలాజీ, ఆవునూరి రాజేశ్వరరావు, కోటేశ్వరావు, నజీర్,హమీద్, వామనమూర్తి, గుడిపల్లిశ్రీనివాస్, ఇమామ్, హనుమంతరావు, డి.శ్రీనివాస్,ఎం రాజశేఖర్, మేడిపల్లి శ్రీనివాస్,అదే విధంగా డిఎల్ఆర్ కార్మికులు లక్ష్మణరావు, నాగేంద్రబాబు, తాటినాగేశ్వరావు,షారుఖ్,బిరవల్లి శ్రీనివాస్,షేక్ జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## రూ. 54 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 43, 60వ డివిజన్లలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా 60వ డివిజన్ కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో కార్పొరేటర్ నస్రీమ్ సుల్తాన- ఇబ్రహీం తో కలిసి యూఐడీఎఫ్ నిధులు రూ. 40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను అలాగే 43వ డివిజన్ గోదాంగడ్డ ఏరియాలో కార్పొరేటర్ పొన్నం లక్ష్మీ- మొండయ్య గౌడ్ తో కలిసి నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి రూ. 14 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అతీన, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారులపై కొరడా..

**జిల్లా వ్యాప్తంగా 25 బృందాలచే ఆకస్మిక దాడులు 18 కేసుల నమోదు కీలక పత్రాలు స్వాధీనం**

**అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ హెచ్చరిక**



**అదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్:** అనుమతులు లేకుండా అధిక శాతం వడ్డీలకు ఇస్తున్న వ్యాపారులపై జిల్లా ఎస్పీ కొరడ ఝుళిపించారు. జిల్లా వ్యాప్తంగా 13 మండలాలలో 25 బృందాలచే మంగళవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు ఆకస్మిక దాడులు నిర్వహించారు. వడ్డీ వ్యాపారుల నుంచి ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్లు, చెక్కులు, రిజిస్టర్లు, స్థలాల డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ మాట్లాడారు. ఆదిలా బాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, అదిలాబాద్ రూరల్, బోథ్, బేల, ఉట్నూర్, ఇచ్చోడ, నార్నూర్, గుడిహత్నూర్, నేరడిగొండ, జైనథ్ మండలాలలో అక్రమ వ్యాపారాలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఏకకాలంలో దాడులు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. లైసెన్సు లేని వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తప్పవని, రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

అక్రమ వ్యాపారాలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తూ వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలను రూపుమాప డమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తున్నదన్నారు.

**కేసుల వివరాలు..**

ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 3, ఆదిలా బాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో 3, మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 4, ఆదిలాబాద్ రూరల్ లో 1,జైనథ్ లో 1, బేల లో 1, బోథ్ లో



1, ఉట్నూర్ లో 2, గుడి హత్నూర్ లో 1, నార్నూర్ లో 1, నేరడిగొండ లో 1 చొప్పున కేసులు నమోదు అయినట్లు చెప్పారు. సెక్షన్ 3 (5), (ఎ) తెలంగాణ ఏరియా మనీ లెండర్స్ ఆక్ట్ 1349 కింద కేసు వ్యాపారులపై నమోదు చేసినట్లు వెల్లడించారు.

వ్యాపారుల వివరాలు : ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ కే సాజిద్ ఏ సాజిత్ గౌడ్, ఎర్రోజు కేశవ్ బంగారు షాప్ యజమాని, ఓరగంటి రఘు, కొలిపుర. ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో టాపిక్ అహ్మద్, జన్ను, షేక్ అక్బర్ మావల పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గా శేఖర్ రెడ్డి, దాసరి నరోత్తం, చిట్టి రాజేశ్వర్, షేక్ ఆసిఫ్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అజయ్ కుమార్ గాడ్సే, జైనథ్ పరిధిలో ఆత్మకూరు అమరేంధర్, బేల పోలీస్ పరిధిలో కార్తీక్, బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రమేష్, ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయి రెడ్డి, ఇప్ప సంతోష్, నేరడిగొండలో కలాలి వెంకటరమణ, నార్నూర్ లో అరే అశ్విని, గుడిహత్నూర్ లో కేంద్రే రాహుల్ పై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ స్పష్టం చేశారు.

## పండితాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మల్లిబాబు యాదవ్ ధనియాకుల హనుమంతరావు**




**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంతలో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఏస్ ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు సర్పంచ్ ధరావత్ అనురాధ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు తదితరులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మాట ఇస్తే తప్పకుండా ఆరు నూరైనా పిలిస్తే ఎక్కడ ఉన్నా నేనున్నానంటూ వచ్చే మంచి మనసున్న పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు రైతుల కోసం భూభారతి లాంటి ఎన్నో వినూత్న పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తున్న ఘనత వారికే దక్కిందని పదిమంది బాగుకోసం తపనపడే మంచి హృదయం గల వ్యక్తి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల మాధవరావు కొమ్మినేని శ్రీనివాసరావు ఉప్పు గండ్ల వీరభద్రం శీలం పుల్లయ్య గుగులోతు రవి చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను జక్కంపూడి వెంకటేశ్వర్లు బాదావత్ నాగరాజు పల్లపు ప్రతాప్ పాటిబండ్ల ప్రసాద్ అయితన బోయిన విఠల్ రావు బానోత్ లక్ష్మ దేరంగుల తిరపయ్య తురక బిక్షం దేరంగుల రామారావు ఎస్ కే సొందు పగిడిపల్లి రాములు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**నాగులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అంజయ్య యాదవ్, బైకని శ్రీనివాస్ యాదవ్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఫరూఖ్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యావంతులు ఆలోచనాత్మకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గత పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలను బేరీజు వేసుకుని సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి, విద్యతో పాటు వివిధ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మేలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, స్థానిక సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బిశ్వ రామకృష్ణ, రాధాకృష్ణ, నాయకులు యాదయ్య, పోచయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహా, జనార్దన్ గౌడ్, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, కాటి మల్లేష్ యాదవ్ నాగభూషణం, భరత్, రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సోలార్ ప్యానెల్ల ఏర్పాటులో కొండారెడ్డిపల్లి ఆదర్శం

**ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించి 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని బల్మూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తూ, ప్రతి ఇంటికీ సోలార్ ప్యానెల్ల ద్వారా సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లిని 100 శాతం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దడం ద్వారా సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతోపాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

బుధవారం బల్మూర్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్రం, గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆయా పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించారు.

కొండారెడ్డిపల్లి గ్రామంలో గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెళ్లను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు 101 ఇళ్లపై సోలార్ ప్యానెళు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. తెలంగాణ రెడ్కో భాగస్వామ్యంతో గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

మిగిలిన ఇళ్లపై కూడా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును వేగవంతం చేసి, గ్రామాన్ని పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు సైతం త్వరితగతిన సోలార్ కనెక్షన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎల్లమ్మ, పార్వతమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, ఇప్పటివరకు లబ్ధిదారులకు అందిన బిల్లులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రూ. 3.40 లక్షల మేర బిల్లులు అందాయని, మరో బిల్లు పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు. పెండింగ్ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్రం నిర్వహణ, పిల్లల సంరక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతోపాటు, వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పిల్లల పోషకాహార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు.

**భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి**

అనంతరం బల్మూర్ మండలం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూముల వివరాల సేకరణ, సర్వే ప్రక్రియ, భూ రికార్డుల నమోదు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ రీ సర్వేను డిజిటల్ విధానంలో వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, భూ వివరాల నమోదు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తూ, సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట బల్మూర్ మండల తహశీల్దార్ , ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ, విద్యాశాఖలకు చెందిన సంబంధిత అధికారులు, టీజీ రెడ్కో అధికారులు, గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# జిడబ్ల్యూఎంసీ 11 డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పాల్గొన్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ సమద్**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11వ డివిజన్ లోని రేషన్ షాప్ ల వద్ద ప్రజా ప్రభుత్వం జారీచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు 11వ డివిజన్ లో రేషన్ షాప్ ల వద్ద ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఎలినో ప్రభావం ఉన్నందున డివిజన్ ప్రజలు నిత్యవసర సరుకులు విద్యుత్ వినియోగం మంచినీటి పొదుపు చేయాలని రానున్న రోజుల్లో కరువు రాబోతున్న దృష్ట ప్రజలు అప్రమత్తంగా ఉండి చాలా జాగ్రత్తగా నిత్యవసర వస్తువులను వినియోగించుకోవాలని 11వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ సమద్ సూచించారు.ఈ నెల నుండి స్మార్ట్ కార్డులు తీసుకున్న వారికి బియ్యంతో పాటు తొమ్మిది నిత్యవసరల సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది.కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ గన్నారపు కమల్, సంగీత్ కుమార్, సదానందం, శివ తదితరులు పాల్గొన్నారు

# పెనుబల్లిలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని వీఎం బంజర్ లోని స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్‌లో జరిగినఈకార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుపందివెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు బుక్కా కృష్ణవేణి, సత్తుపల్లినియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి..

**గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం..**

**పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిది:** ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

**ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి**

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించి, వారు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.కల్వకుర్తి పట్టణం, కల్వకుర్తి మండలం, వెల్దండ మండలాల్లోని గ్రామాలు, వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకొని నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయి చందు ముఖ్య అతిథి గా హాజరయ్యారు.వారితో పాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్,విజిత రెడ్డి,వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కౌన్సిలర్ రాములు,మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్,మాజీ సర్పంచులు జంగయ్య,అంజి నాయక్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగయ్య,కొమ్ము శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హన్మంత్ నాయక్,ఏలికల్ సర్పంచ్ కృష్ణయ్య,తోటపల్లి సర్పంచ్ సత్యనారాయణ,వెంకటాపూర్ సర్పంచ్ రాజు,వేపూర్ సర్పంచ్ నాగరాజు,అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు శోభ శేఖర్ రెడ్డి,జ్యోతినిరంజన్,మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రుక్నుదిన్,వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కిషోర్,సునీత ఆనంద్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు నాయకులందరూ సమన్వయంతో కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా సాగర్ల శివరావు



**చిలుకూరు,అక్టోబర్ 28, (అక్షిత న్యూస్):** రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా చిలుకూరు మండలం అర్లేగూడెం గ్రామ రేషన్ డిలర్ సాగర్ల శివరావు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో శివరావుకు ఈ బాధ్యతలు అప్పగించారు.శివరావు నియామకం పట్ల చిలుకూరు మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు కనుమర్లపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్, కోదాడ ఐఎంజీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మండల ట్రెజరర్ నాగేశ్వరరావు,రెమిడాల ఆనందరావు, తిపిరిశెట్టి దశరథ, గూగులోతు నాగేశ్వరరావు, గజ్జి వెంకటేశ్వర్లు, నక్క నాగరాజు, శ్రీను, వెంకయ్య,వై.సత్యం, వేమూరి పద్మావతి కృష్ణయ్య తదితరులు శివరావుకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రస్థాయి కార్యవర్గంలో బాధ్యతలు చేపట్టిన శివరావు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి సాగర్ల శివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## డాన్ బాస్కో హైస్కూల్‌లో బాలల సైబర్ భద్రతపై న్యాయ అవగాహన సదస్సు




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా "సురక్షిత్ క్లిక్ -- సురక్షిత్ బచ్‌పన్" అనే అంశంపై రామన్నపేటలోని డాన్ బాస్కో హైస్కూల్ లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వి. రత్న కుమారి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే ప్రమాదాలు, సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార పరిరక్షణ, బాలల హక్కులు తదితర అంశాలను వివరించారు. అలాగే ఆన్‌లైన్‌లో అనుచిత సందేశాలు, బెదిరింపులు లేదా వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైనప్పుడు పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయ సహాయం పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే

# 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్

### జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతర పోరాటం

### ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్‌లో అనాధలకు పండ్ల పంపిణీ




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాటం చేస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ పేర్కొన్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో ఫౌండేషన్ చైర్మన్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు అన్నం శ్రీనివాసరావు ను శాలవతో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనాధలకు పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ 1950 అక్టోబర్ 28న ఢిల్లీలో స్థాపించబడిన ఐఎఫ్‌డబ్ల్యూజే తొలి అధ్యక్షుడి గా ఏం చలపతి రావు 5 సంవత్సరాలు కొనసాగారు.ఉపేందర్ వాజ్ పేయి స్వాతంత్ర్య సమరయోధుడు సీనియర్ జర్నలిస్ట్ ఆ కాలం లో వివిధ ప్రాంతీయ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ లను కలుపుకొని ఈ కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇది భారత దేశంలో మీడియా రంగం లో పని చేస్తున్న ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన మొట్ట మొదటి అతి పెద్ద జాతీయ స్థాయి ట్రేడ్ యూనియన్ అంటూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం విశేషంగా కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారి హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు పెన్షన్లు అక్రెడిటేషన్ కార్డు లు రైల్వే పాసుల కొరకు ఫెడరేషన్ గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. జర్నలిస్టుల




సమస్యల పరిష్కారం వృత్తి స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషకరమని భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు పేదలకు సేవ చేయడం పర్యావరణాన్ని కాపాడడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి గౌడ్ కందనబోయిన నాగ కృష్ణ కోశాధికారి వేములకొండ రమేష్ మామిడాల వీరబాబు ఇసి మెంబర్ ఎలిశెట్టి రామకృష్ణ బాబు నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్ కప్పల మధు స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ గుజ్జు గోపాల కృష్ణ బంక మధు టీబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కాసోజు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ చిన్నంశెట్టి రాంబాబు షేక్ మీరా ఆముదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి

# ఊరేగింపు మహోత్సవం

### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మాడవీధులు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారి మాడవీధుల ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా, అయ్యప్పభక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి దివ్య మంగళ దర్శనంతో మాడవీధులు పులకించిపోయాయి. మంగళ వాయిద్యాల నడుమ, భక్తజనుల జయజయధ్వానాలు, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిపూర్వకంగా మొక్కులు సమర్పించారు. క్రమశిక్షణ, నిష్ఠ, నియమాలతో అయ్యప్ప దీక్షను ఆచరించే స్వాములు తమ భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. స్వామివారి ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ శరణుఘోషలు చేయడంతో పరిసర ప్రాంతాలన్నీ భక్తిమయంగా మారాయి. స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. భక్తి, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ మహోత్సవం భక్తులకు మధురమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. ఈ సందర్భంగా కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వివేక స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు, భక్తి నామస్మరణల నడుమ జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ మరింత పెరిగింది. స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. ఈ మహోత్సవంలో కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు చెల్లా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి కొత్తూరు పూర్ణచందర్రావు, కోశాధికారి గడియారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు స్వామి (సుబ్బిశెట్టి), సహాయ కార్యదర్శులు పులిశెట్టి నాగ నరసింహారావు, ఓరుగంటి శ్రీనివాసరావు, డైరెక్టర్లు కోట తిరుపతిరావు, బాడిసే సత్యం స్వామి, రామనాథం స్వామి, సైదులు స్వామి, మహాలక్ష్మయ్య గురుస్వామి, రవి స్వామి, తదితర అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. భక్తుల శరణుఘోషల మధ్య వైభవంగా సాగిన అయ్యప్ప స్వామివారి మాడవీధుల ఊరేగింపు మహోత్సవం కోదాడ పట్టణంలో భక్తి భావాలను వెల్లివిరియజేసి, భక్తుల హృదయాల్లో చిరస్మరణీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని నింపింది.

# జల్ జంగల్ జమీన్ నినాదం కాదు హక్కు



## ఆదివాసి సమాజ ఆత్మ గౌరవానికి స్ఫూర్తి కొమురం భీం

### మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గిరిజన సంక్షేమ అధికారి

### గిరిజన అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం, చైర్మన్

**మహాదేవపూర్, మంథని, అక్షిత ప్రతినిధి:** జల్ జంగల్ జమీన్ అనేది నినాదం కాదని, గిరిజనులకు నీరు అడవి భూమిపై హక్కులు చాటి చెప్పే ఒక గొప్ప సందేశం అని అన్నారు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో 86వ కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికారి నాగ సాగర్ మాట్లాడుతూ, కొమురం భీం కేవలం ఒక వ్యక్తి కాదని ఆదివాసి సమాజానికి ఆత్మగౌరవానికి హక్కు ల సాధనకై పోరాట స్ఫూర్తికి ప్రతికమని అన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్యాయాలు దూపిడి అని చేయూతకు వ్యతిరేకంగా పోరాటం చేసి గిరిజనుల హక్కులను అందించుటకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప వీరుడు కొమరం భీమ్ అని వారి ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు, కొమురం భీం కు నిజమైన నివాళి అర్పించాలంటే గిరిజన పిల్లల నాణ్యమైన విద్య అందించడం ఉపాధి అవకాశాలు కల్పించడం గిరిజనులకు భూమి అటవీ హక్కుల పరిరక్షించడం ప్రభుత్వ సంక్షేమాలను అర్హులైన ప్రతి గిరిజనుడికి అందించడమే మన బాధ్యత, అని అన్నారు అలాగే గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రత్యేకంగా యువత కొమరం భీమ్ ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకొని, విద్యను ఆయుధంగా మార్చుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగసాగర్.

**గిరిజన అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం, చైర్మన్**

కొమురం భీమ్ 86వ వర్ధంతి కార్యక్రమంలో కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి డివాళ్లు అర్పించిన భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, గిరిజనుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషి చేయడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, మహాదేవపూర్ మండలం తో పాటు పలిమెల మండలం, అలాగే జిల్లాలోని ఇతర గిరిజన ప్రాంతాల్లో, గిరిజనుల అభివృద్ధికై నిధుల కేటాయింపు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ లాంటి పథకాలను గిరిజనులకు అందేలా చేయడం జరుగుతుందని, అలాగే గిరిజన యువత మరియు గిరిజనుల కొరకు, మండల కేంద్రంలో ఆదివాసి భవన్ మాట కార్యాలయం, వాడు గెస్ట్ హౌస్ లను ఏర్పాటుచేసి గిరిజనుల అండగా ప్రజా ప్రభుత్వం మరియు దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిలవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో కూడా ప్రజా ప్రభుత్వం మరియు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గిరిజన అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక చొరవతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.

# ఆల్ ఇండియా కిసాన్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

## రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్ :** చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాహ సభల వాల్పోస్టర్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి చేతులమీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల నవంబర్ 15న నల్లగొండలో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి రైతులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అని చెబుతూ మరోవైపు రైతుల సంక్షేమానికి విరుద్ధమైన విధానాలను అమలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, డీఏపీ, యూరియా వంటి ఎరువులను రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులకు అందాల్సిన పంటల సబ్సిడీలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రైతులపై భారాలు మోపే విధానాలను, రైతుల ప్రయోజనాలకు విరుద్ధమైన చట్టాలను ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం, రైతు హక్కుల సాధన కోసం జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని బూరుగు కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, నేరేడు మహేష్, పార్టీ నాయకులు కడగంచి రాజు, ఎస్.కె మదర్, బోయ మధు, నందగిరి వెంకటేశం, రొడ్డ యాదయ్య, నక్క లింగస్వామి, సిద్దగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నూతన ఎంఈఓగా కొడెం పద్మ బాధ్యతల స్వీకరణ



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలం మండల నూతన మండల విద్యాధికారిగా (ఎంఈఓ) కొడెం పద్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలను సమన్వయం చేసుకుంటూ, వారి సహకారంతో విద్యా పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మండలంలోని ఉపాధ్యాయులందరినీ సమాన దృష్టితో చూస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యా రంగ అభివృద్ధికి అన్ని ఉపాధ్యాయ సంఘాల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, పరస్పర సహకారం పెంపొందించడం ద్వారా మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

## ఎల్‌నినోపై పల్లివాడ, మునిపంపుల గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని పల్లివాడ, మునిపంపుల గ్రామపంచాయతీల్లో ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. పల్లివాడలో ఉపసర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ జరగగా, మునిపంపుల గ్రామపంచాయతీలోనూ ఎల్‌నినోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులు, వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో నీటి కొరతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పాటు, గ్రామస్తులు కూడా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీవో, డీటీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఏపీవో, ఏఈవో, హెచ్‌ఈవో, లైన్‌మెన్, జీపీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్నిపరామర్శించిన జనసేన నాయకుడు



**తొర్రూర్ అక్షిత న్యూస్:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కిష్టాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహంకాళి ఉపేంద్ర 5వ రోజు తిథి/కార్యక్రమం సందర్భంగా, కిష్టాపురం గ్రామంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నకరకంటి కళ్యాణ్ వారి నివాసానికి వెళ్లి మహంకాళి కృష్ణ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉపేంద్ర చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం, ఆ కుటుంబానికి చేయూతగా 25 కేజీల బియ్యం అందించి, "ఏ కష్టం వచ్చినా పార్టీ తరపున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, జనసైనికులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
గురువారం |29| అక్టోబర్| 2026

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్యాన్స్ మాస్టర్‌ను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి : కల్వకుర్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం పరామర్శించారు. శేఖర్ నివాసానికి వెళ్ళి వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కాలు ఫ్రాక్చర్ అయిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని,సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు 5,000/–వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,కౌన్సిలర్ రామునాయక్ ,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగయ్య,వార్డు సభ్యులు నరేష్,కిషోర్,ప్రవీణ్, బుచ్చిబాబు, జంగిర్, నగేష్,రామకృష్ణ,బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగోటం--గోపాలదిన్నె లింక్ కెనాల్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే జూపల్లి లక్ష్యం



చిన్నంబావి, అక్షిత న్యూస్: చిన్నంబావి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగోటం గోపాలదిన్నె లింక్ కెనాల్ పనులను వెల్లభాపురం గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కెనాల్ పనుల పురోగతిని పరిశీలించి సాగునీటి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించిన్నారు. లింక్ కెనాల్ పనులు పూర్తయితే మూడు మండలాల పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా కెనాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు రైతుల సంక్షేమం సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్ సూచించారు. ప్రకృతిలో ఏర్పడిన ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు లేక కరువు ఏర్పడుతే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరవుగా మాట్లాడుతున్నారో వారికి ఏపాటి జ్ఞానం అర్థమవుతున్నది. ప్రకృతి వైపరీత్యాల వల్ల కరువు సంభవించినప్పుడు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఒక్క మాజీ ప్రజాప్రతినిధిగా చెప్పాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అనడం ఆయన అవివేకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి మాజీ జడ్పీటీసీ ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ మండల సీనియర్ నాయకులు జంగ బిచపల్లి యాదవ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పెబ్బేటి తేజా రెడ్డి కొప్పునూర్ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న పాసుల భరతుఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



మహబూబ్‌నగర్, అక్షిత న్యూస్: మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75––జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) జె.ఎల్.బి. హరిప్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్––2026) పురోగతిని సమీక్షించారు.

ఈ సమావేశంలో జడ్చర్ల మండల డిప్యూటీ తహసీల్దార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, 75––జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 28.10.2026 నాటికి ఎస్ఐఆర్––2026లో భాగంగా నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణ పురోగతిని ఈఆర్ఓ సమీక్షించారు. ఇప్పటివరకు 99.74 శాతం నోటీసుల పంపిణీ, 98 శాతం విచారణలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా విచారణలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే, ఏఈఆర్ఓల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫారం––6, ఫారం––7, ఫారం––8 దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆమోదించిన, తిరస్కరించిన దరఖాస్తుల జాబితాలను సిద్ధం చేసి, ప్రజల సమాచారార్థం నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని, వాటి ప్రతులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్––2026కు సంబంధించిన సమాచారాన్ని, కార్యకలాపాలను సక్రమంగా నమోదు చేసి,



రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి, వారి సందేహాలను ఈఆర్ఓ నివృత్తి చేశారు. ఎస్ఐఆర్––2026లో భాగంగా నోటీసుల జారీ, విచారణల ప్రక్రియ 05.11.2026తో ముగియనున్నట్లు, తుది ఓటరు జాబితాను 09.11.2026న ప్రచురించనున్నట్లు తెలిపారు.

అర్హులైన ఓటర్లు విచారణలకు హాజరయ్యేలా, ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈఆర్ఓ కోరారు. సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, ఎస్ఐఆర్––2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా, సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

## తెలంగాణతో పాటు దేశానికి గర్వకారణం



భద్రాచలం అక్షిత న్యూస్: అమెరికాలో నిర్వహించిన అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ (రజత పతకం), బ్రాంజ్ మెడల్ (కాంస్య పతకం) సాధించి భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు శంకర్ రావు , ఆయన కోచ్ జి.వి. రామిరెడ్డి గురువారం హైదరాబాదులో క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి వారి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శంకర్ రావు అమెరికాలో జరిగిన అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో సాధించిన విజయాలను మంత్రికి వివరించారు. గతంలో అమెరికా పోటీలకు వెళ్లేందుకు అవసరమైన ప్రయాణ ఖర్చుల ఆర్థిక సహాయం కోసం మంత్రికి దరఖాస్తు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ క్రమంలో పోటీలకు సంబంధించిన ఖర్చుల వివరాలను, ఎక్స్‌పెండిచర్ వివరాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై మంత్రి వాకాటి శ్రీహరి సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాన్ని పరిశీలించి త్వరలోనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకువచ్చే ప్రతిభావంతులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.74 ఏళ్ల వయస్సులోనూ పట్టుదల, క్రమశిక్షణ, కఠోర శ్రమతో అంతర్జాతీయ వేదికపై పతకాలు సాధించిన శంకర్ రావు విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని, వయస్సు అనేది విజయానికి అడ్డంకి కాదని ఆయన నిరూపించారని పలువురు అభినందించారు. ఆయన విజయాల వెనుక కోచ్ జి.వి. రామిరెడ్డి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం కూడా కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాస్ రెడ్డి , జిల్లా జనరల్ సెక్రెటరీ కోచ్ జి.వి. రామిరెడ్డి , రసమల్ల రాము, పూనెం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి

### ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎస్పీ కె.నరసింహా సూచన



సూర్యాపేట , అక్షిత బ్యూరో : ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న రాంబాబు,రామారావు,అశోక్, బషీర్ లు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు.ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ నరసింహ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు ఉద్యోగోన్నతితో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని, అట్టి బాధ్యతకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది,పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విధిలో క్రమశిక్షణతో ఉండి,తోటి సిబ్బందిని గౌరవిస్తూ, సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.అంతేగాక

ఆరోగ్యం పట్ల,కుటుంబ సభ్యుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సమయంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,ఆర్మడ్ డీఎస్పీ నరసింహ చారి,ఆర్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్,కార్యదర్శి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

**రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.....**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించి,వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ నరసింహా సూచించారు. జిల్లా పరిధిలో మొత్తం 38 ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ.1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు.ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని,అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.